## కాజీపేటలో గంజాయి విక్రయదారుడి అరెస్ట్, రిమాండ్

**11కిలోల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం**

కాజీపేట, నవంబర్ 5 : ఒడిశా రాష్ట్రంలో గంజాయి కొనుగోలు చేసి కాజీపేట రైల్వే స్టేషన్ ముందు ఆటో ప్రాంగణంలో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 11 కిలోల గంజాయి, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏసీపీ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ.. పట్టణంలోని ఆటో స్టాండ్ సమీపంలో శనివారం ఓ వ్యక్తి బ్యాగుతో అనుమానాస్పదంగా కనిపించగా, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు సహకారంతో పోలీసులు బ్యాగును తనిఖీ చేశారు. అందులో 11 కిలోల గంజాయి లభించగా, పోలీసులు ఆ వ్యక్తిని స్టేషన్‌కు తరలించారు. నిందితుడు బీహార్ రాష్ట్రం, మధుబాని జిల్లాకు చెందిన కూరగాయల వ్యాపారి శత్రుదన్ భోగేందర్ మహతోగా గుర్తించామన్నారు. ఆర్థిక ఇబ్బందులతో పాటు తల్లిదండ్రులు అనారోగ్యంతో ఉండడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు ఎలా సంపాదించాలని స్నేహితుడు సంతోష్‌ను అడుగగా, గంజాయి విక్రయం గురించి చెప్పాడని, ఈ నెల 3న ఒడిశాలోని బర్మాపూర్‌లో మహతో 11 కిలోల గంజాయిని రూ.1800లకు కొనుగోలు చేసి రైలులో కాజీపేటకు చేరుకున్నాడు. ఆటో స్టాండ్‌లో విక్రయించాలని చూస్తుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. గంజాయి విలువ రూ.2,75,000 ఉంటుందన్నారు. నిందితుడిపై మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. సమావేశంలో సీఐ సార్ల రాజు, టాస్క్‌ఫోర్స్ సీఐ బాబూలాల్ పాల్గొన్నారు.

# బతుకుకు భరోసా

- పెరగనున్న ఆసరా పింఛన్లు
- దివ్యాంగులకు ఆదెరువు
- జయశంకర్ జిల్లాలో 58,062 మంది లబ్ధిదారులు
- ప్రతి నెలా రూ.13.77కోట్లు చెల్లింపు
- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై హర్షం
- స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ గిఫ్ట్

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 5(నమస్తే తెలంగాణ) : దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పింఛన్లను సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తూ అండగా నిలుస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాల బాధితులు, డయాలసిస్ బాధితులు, బీడీ కార్మికులకు ప్రతి నెలా డబ్బులు వారి అకౌంట్లలో జమ అవుతున్నాయి. రూ.200, రూ.300 కాదు.. దివ్యాంగులకు రూ.4వేలు, ఇతరులకు రూ.2వేల పింఛన్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ఇంత పెద్ద ఎత్తున ఏ రాష్ట్రంలోనూ జరగడం లేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తం 58,062 మంది లబ్ధిదారులు ఉండగా ప్రతి నెలా రూ.13.77 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఇందులో దివ్యాంగులు 6,861 మంది ఉన్నారు. మళ్లీ ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు మరింత పెరగనున్నాయి. దివ్యాంగులకు రూ.6వేలు, ఇతరులకు రూ.5వేల పింఛన్ అందనుంది. దీంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మీమంతా బీఆర్‌ఎస్ వెంటే ఉంటామని స్పష్టం చేస్తున్నారు. ప్రతిపక్షాల నాయకులు వారు గెలిస్తే రూ.5వేలు, రూ.6వేలు ఇస్తామని చెప్పే మాటలను లబ్ధిదారులు నమ్మడం లేదు. వారి పాలిత రాష్ట్రాల్లో కనీసం వారిచ్చే పింఛన్ రూ.1500 దాటడం లేదు. వారు తెలంగాణలో అధికారంలోకి వస్తే వేలకు వేలు ఇస్తామంటే మేమెలా నమ్ముతామని ప్రశ్నిస్తున్నారు.

**జిల్లాలో 58,062 మంది లబ్ధిదారులు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 11 మండలాల్లో 58,062 మంది ఆసరా పెన్షన్లు తీసుకునే లబ్ధిదారులు ఉన్నారు. వీరికి ప్రతి నెలా ప్రభుత్వం రూ.13.77 కోట్లు చెల్లిస్తున్నది. 11 మండలాల్లో వృద్ధులు 25,054 మంది, వితంతువులు 22,226 మంది, దివ్యాంగులు 6,861మంది, గీత కార్మికులు 1,684మంది, చేనేత కార్మికులు 900 మంది, బోధకాలు బాధితులు 38 మంది, డయాలసిస్ బాధితులు 20 మంది ,బీడీ కార్మికులు 46 మంది, ఒంటరి మహిళలు 1,233 మంది ఉన్నారు. వీరందరికి సీఎం కేసీఆర్ ఏ రాష్ట్రంలో అందించని విధంగా పింఛన్లు గిఫ్ట్‌గా ఇస్తున్నారు. వృద్ధులకు రూ.5.35 కోట్లు, వితంతువులకు రూ.4.78 కోట్లు, దివ్యాంగులకు రూ.2.79 కోట్లు, గీత కార్మికులకు రూ.35.58లక్షలు, చేనేత కార్మికులకు రూ.19.31లక్షలు, బోదకాలు బాధితులకు రూ.76,608, డయాలసిస్ బాధితులకు రూ.40,320, బీడీ కార్మికులకు రూ.1.68 లక్షలు, ఒంటరి మహిళలకు రూ.27.13 లక్షలు ప్రభుత్వం ప్రతి నెలా చెల్లిస్తుంది.

**పెరగనున్న పెన్షన్లు**

బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు మరింత పెరగనున్నాయి. ఈ మేరకు సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో సిద్ధం చేసి ప్రజల ముందు ఉంచారు. దివ్యాంగులకు రూ.6వేలు, ఇతరులకు రూ.5వేల పెన్షన్‌ను అందించనున్నారు. ఇప్పటికే ఏ రాష్ట్రంలో లేని విధంగా పెన్షన్లను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఎన్నికల మ్యానిఫెస్టోపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ పింఛన్లు అందించారని, ఏ నెలా పంపిణీ ఆపలేదని, కొత్తగా పెరిగే పింఛన్లు సైతం సక్రమంగానే అందిస్తారని ధీమాతో ఉన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్నే గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి, పక్కన బీఆర్‌ఎస్ అభ్యర్థి నాగజ్యోతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్

## బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

**రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి**

ములుగురూరల్, నవంబర్ 5 : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే ప్రతి గ్రామంలో అభివృద్ధి సాధ్యమైందని రెడ్కో చైర్మన్, మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని కాసిందేవిపేట గ్రామంలో ఉప సర్పంచ్ మొడుదల ఐలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేలూరి మహేందర్‌రెడ్డి, ఉప్పల రఘుపతి, ఉప్పల సాంబశివరెడ్డి, దేవేందర్, స్వామిరావు, మేదుదుల మహేందర్ బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి సతీశ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఉచిత కరెంట్ వద్దంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్కకు ఓటు ద్వారా ప్రజలు సమాధానం చెప్పాలన్నారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు ఇవ్వొద్దని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తూ ప్రచారంలో బీఆర్‌ఎస్‌ను బదునాం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు భూక్యా అమర్‌సింగ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజాహుస్సేన్, యూత్ కమిటీ అధ్యక్షుడు ఎండీ అసీమ్ అక్తర్, సీనియర్ నాయకులు అంకూస్, సద్దాల రాములు, నర్సయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

## 9 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

**రూ.29,740 నగదు, 7 సెల్‌ఫోన్లు, 3 బైక్‌లు స్వాధీనం**

కాశీబుగ్గ, నవంబర్ 5 : ఎనుమాముల పోలీసు స్టేషన్ పరిధిలోని ఎస్‌ఆర్ నగర్‌లో కొప్పుల అనిల్ నివాసంలో పేకాడుతున్న 9 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. రూ.29,740 నగదుతో పాటు 7 సెల్‌ఫోన్లు, 3 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో లక్ష్మీపురంకు చెందిన అంబి పోషాలు, గిన్నారపు ప్రవీణ్, ఎస్‌ఆర్‌నగర్‌కు చెందిన కొప్పుల అనిల్, మిట్లపల్లి కృష్ణ, కీర్తినగర్‌కు చెందిన చక్రవర్తుల శ్రీనివాస్, కాశీబుగ్గకు చెందిన పల్లకొండ సాంబరాజు, నెక్కమల్ల వెంకటేశ్, వనం రఘు, గనిపాక సుధాకర్ ఉన్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సీఐ రాంబాబు, ఎస్సైలు శరత్‌కుమార్, పోగుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తెలంగాణకు వరంగల్ ఆధ్యాత్మిక రాజధాని

- కాకతీయ కట్టడాలకు ఎంతో ప్రాధాన్యం
- పిల్లలకు మన ఆచార వ్యవహారాలు తెలియజేయాలి
- శృంగేరి శారదాపీఠం ఆస్థాన పండితుడు, ప్రవచన నిధి బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి
- ఘనంగా బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం

హనుమకొండ, నవంబర్ 5: తెలంగాణ రాష్ట్రానికి వరంగల్ జిల్లా ఆధ్యాత్మిక రాజధాని అని శృంగేరి శారదాపీఠం ఆస్థాన పండితుడు, ప్రవచన నిధి బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోషకుమార్ శాస్త్రి అన్నారు. హనుమకొండ శ్రీదేవి ఏషియన్‌మాల్ పక్కనున్న కీర్త శేషులు వెలపర్తి సుదర్శన్‌రావు ప్రాంగణంలో ఆదివారం బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంతోషకుమార్‌శాస్త్రి, విశిష్ట అతిథిగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి గౌరవాధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, అతిథులుగా లలితా గాయిత్రీ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐనవోలు వెంకట సత్యమోహన్, స్కాలర్‌షిప్ కమిటీ చైర్మన్ డాక్టర్ అయితరాజు వెంకట నరసింహారావు, ప్రధాన కార్యదర్శి లకినపల్లి శ్యామ్‌సుందర్‌రావు, కోశాధికారి వెంకటేశ్వర్‌రావు, పాలకుర్తి విజయలక్ష్మి, దేవులపల్లి వాణి, ఈటూరి కొండల్‌రావు హాజరయ్యారు. ఈ సమ్మేళనానికి ట్రైసిటీలోని 300 మంది బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్‌శాస్త్రి మాట్లాడుతూ వ్యవహారికంగా రాష్ట్రానికి హైదరాబాద్ రాజధాని అయినప్పటికీ విద్యారణ్యుడు పుట్టిన గడ్డ, భాగవతం ఆంధ్రీకరించిన పోతన ఈ గడ్డపై పుట్టడం, ఎందరో మహాత్ములు తపస్సు చేసి ఈ నేలకు ఎంతో ప్రాధ్యానం తెచ్చిపెట్టారన్నారు. వరంగల్ పేరు విన్నా, ఈ ప్రాంతంలో అడుగు పెట్టినా ఒళ్లు పులకరించిపోతుందన్నారు. ఇక్కడి కాకతీయ తోరణాలు, కట్టడాలు, ఆలయాలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయని కొనియాడారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వేద బ్రాహ్మణులు

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

jobs Apply Now!

★జనగామలోని హేమ హ్యుందయ్ కార్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (2 వీలర్ కలిగి ఉండాలి) ఏదైనా డిగ్రీ పూర్తి వివరాలకు బయోడేటాతో 06-11-2023 నాడు ఉ|| 11.00 నుండి సా|| 5.00 వరకు సంప్రదించగలరు. సంప్ర: హేమ హ్యుందయ్, హైదరాబాద్ రోడ్, జనగామ. సెల్: 9154921941
NTW-13449

★హన్మకొండలోని ప్రముఖ లోన్స్ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/-, సంప్రదించండి సెల్: 9440805391.
NTW-321463

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**PLOT FOR SALE**

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565